

వీక్లీ రౌండప్


సూర్య

www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 4 డిసెంబర్ 2024

పేజీలు 8




DSC/ TET



జాగ్రఫీ 7లో..



# అభిప్రాయాలు... నిర్ణయాలు



ENGLISH

4లో..

SSC, RRB REASONING ★ TET Previovs paper



ఉద్యోగ సమాచారం




ఎకానమి



కరెంట్ అఫైర్స్




# అభిప్రాయాలు-నిర్ణయాలు

చాలావరకు పెద్దగా నిర్ధారించుకోకుండానే విషయం ఏదయినా గాని ఒక నిర్ధారణకు వచ్చే స్తారు. అలా వచ్చే నిర్ధారణ మనకు సంబంధించి జీవితాంతం ఉండిపోతుంది. మరి నిజమెప్పుడు తెలుసుకోగలుగుతాము. ఒక్కోసారి తెలుసుకోలేక పోవచ్చు కూడా! ఉదాహరణకు 'ఫలానా వ్యక్తి ఇలాంటి వాడు, మంచి వాడుకాదు' అనే అభి ప్రాయానికి రకరకాల సోర్సెస్ ద్వారా వచ్చేస్తాము. ఆ సోర్సెస్ ఎంతవరకు నిజమో అస్సలు నిర్ధారణకు రాము. దీనివల్ల అలాంటి వ్యక్తులకు బోలెడంత దూరం పెరుగుతాం. దీనివల్ల ఒక అభిప్రాయం వల్ల జరిగే నష్టాలను అనుభవిస్తాము. పైరుని కోస్తేనే కదా పంట చేతికి వచ్చేది. కోయకుండానే ఇన్ని బస్తాలు పండుతాది లేదా పండదు అని మనం అంచనా మాత్రమే వేయగలం కదా!

**మీడియా, మిత్రులు.....**

మీడియా, నెగిటివ్ ఫెలోస్ మరియు గొంతుకోసే మిత్రులు ఇలాంటి వారందరూ పదేపదే ఊదర గొట్టటం వల్ల మనచుట్టుపక్కల వారిపట్ల మరియు మనకు పరిచయం లేని వ్యక్తులు, పరిస్థితులపై కూడా దురభిప్రాయానికి వచ్చేస్తాము. ఇప్పుడు జరుగుతున్నది అదే. ఉదాహరణకు ఒక వ్యక్తితో గాని, కొన్ని పరిస్థితుల మధ్య కాని కొన్నాళ్ళు దగ్గరగా మెలిగినపుడు తనకు తానే ఒక స్థిర అభిప్రాయానికి రావాలి. ఇది క్షేత్రస్థాయిలో పరి శీలన లాంటిది. దాదాపుగా ప్రతివ్యక్తికి, ప్రతి పరి స్థితికి అనేక కోణాలుంటాయి. తొందరపాటులో వాటిని పట్టించుకోం. మనం ఎలాగూ పట్టించుకోం. మనం ఎలా ఉండాలంటే, ముందు ఎదుటివారు చెప్పేది వినాలి. పూర్తిగా వినాలి. అడ్డం వెళ్ళకూ డదు. అనంతరం మన ఒపీనియన్ చెప్పాలి. కానీ ఈలోగా మరచిపోతాం అని వెంటవెంటనే జవాబు లిస్తూ ఎదుటివారి మాటపై మాటలను ఎక్కిస్తూ ఉంటాము. దీనివలన పరస్పర డిబేట్ దెబ్బతిం టుంది.

**కమ్యూనికేషన్ సరిగా ఉండాలి....**

ప్రపంచంలో చాలాచాలా అపోహలకు, అఘా యిత్యాలకు, యుద్ధాలకు కారణం కమ్యూనికేషన్ సరిగ్గా లేకపోవటమే.


తన కాలేజీలోని మేడంకి టిఫిన్ తెచ్చిపెట్టి, మళ్ళీ రావాలా మేడం? అన్నందుకు ఒక విద్యార్థిని ప్రిన్సిపల్ చితకబాదిన వైనాన్ని రీసెంట్‌గానే ఎక్కడో చదివాం. పాపం విద్యార్థి ఉద్దేశ్యంలో మళ్ళీ మేడంకి టీగాని, కాఫీ గాని తేవాలనేమో అనే కాన్సెప్ట్‌లో మళ్ళీ రావాలనా మేడం అని అడిగాడు. కానీ మేడంగారి అపార్థం వల్ల విద్యార్థి వీపు విమానం మోత మోగింది.

ఇంకోటి, ఎదుటివారి డ్రెస్ సెన్స్ వల్ల కూడా వారిపై ఒక అభిప్రాయానికి అస్సలు రాకూడదు. ఉదాహరణకు ఎవరికి వారు వారివారి కంఫర్టలను బట్టి డ్రెస్ చేసుకుంటారు. అంతమాత్రాన పురుషుల పట్ల గాని, స్త్రీలపట్ల గాని అలా ఒక అభిప్రాయానికి రాకూడదు. ఇరవై ఏళ్ళ క్రితం మహిళలు కారు నడిపినా, బైకు నడిపినా చూసేవారికి అదో విచిత్రం. విమానాన్ని చూసినట్టు చూసేవారు. చివరికి సైకిల్ ఎక్కి నడిపినా కూడా! నేడు ఏమయింది? పిల్లలను ఎక్కించుకొని స్కూలులో వదలటం, భర్తని బస్సుదాకా డ్రాప్ చేయటం ఎక్కువమంది స్త్రీలే చేస్తున్నారు.

హిట్లర్ అని జర్మనీలో ఉండేవాడు. తను చేసేది ప్రతీదీ నమ్మించడానికి గోబెల్స్ అని ఉద్యోగులను నియమించుకునేవాడు. వాళ్ళపని ఒక అబద్ధాన్ని వేలసార్లు నిజమని ప్రచారం చేయడం. బహుశా ఆ రోజున మీడియా, పేపర్లు లేకపోవటం వల్ల గోబెల్స్ పై అతను ఆధారపడి ఉండొచ్చు. కానీ నేడు ప్రతి విషయానికి గ్రూప్ ఆఫ్ గోబెల్స్ తయారయి ప్రచారం చేస్తూ నిజమేదో, నీడ ఏదో తెలుసుకోనీయకుండానే జనాలను ఒక దురభి ప్రాయానికి వచ్చేటట్లు చేసేస్తున్నారు మరియు తోసే స్తున్నారు.

విజ్ఞులయిన మనం అంత త్వరగా ఒక అభిప్రాయంలో కూర్చోరాదు. కొంత సమయం తీసుకొని ఒక అంచనాకి రావాలి. ఎవరో అన్నట్లు బాగున్నారంటే బాగున్నట్లు కాదు. బాగుంటేనే బాగున్నట్లు.

**ఏదైనా ఓ అంశంపై నిర్ణయం తీసుకోవటంలో అనేక అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. మనం ఎలా ఉండాలంటే, ముందు ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినాలి. అడ్డం వెళ్ళకూడదు. అనంతరం మన ఒపీనియన్ చెప్పాలి. ప్రపంచంలో చాలాచాలా అపోహలకు, అఘాయిత్యాలకు, యుద్ధాలకు కారణం కమ్యూనికేషన్ సరిగ్గా లేకపోవటమే. కానీ నేడు ప్రతి విషయానికి గ్రూప్ ఆఫ్ గోబెల్స్ తయారయి ప్రచారం చేస్తూ నిజమేదో, నీడ ఏదో తెలుసుకోనీయకుండానే జనాలను ఒక దురభిప్రాయానికి వచ్చేటట్లు చేసేస్తున్నారు. అభిప్రాయాలు వంద ఉంటాయి. కానీ మన నిర్ణయం మాత్రం ధృడంగా ఒకటే ఉండాలి.**



**ముందు మనం మారాలి.....**

మనం బాగుండాలంటే మనచుట్టూతూ మంచి స్నేహితులుండాలి. అంతకన్నా మించి ముందు మనం మారాలి. మనలోని చెడును మనం లేకుండా చూసుకోవాలి. మనం మారకుండా మనచుట్టుపక్కల మారాలంటే అది స్వార్థం కూడా కావచ్చును. యుద్భావం తద్భవతి అంటారు. అంటే మన మనసులోని సంకల్పం ఎంత సరిగ్గా ఉంటే మనం అనుకున్నది అంత బాగా జరుగుతుంది అంతేకాదు తక్కువ ఆశించి ఎక్కువగా జీవితంలో వచ్చి ప్రతి దానిని అంగీకరించుకుంటూ పోవాలి. అప్పుడే ఒత్తిడి లేకుండా మన కెరీర్‌లో ఎదగగలం. దీనినే పాజిటివ్ థింకింగ్ అంటారు. మనసుకి దేహంపై అదుపు ఉండాలి.

**ముందు పరిజ్ఞానం.. తర్వాతే నిర్ణయం...**

పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే ఉద్యోగార్థులు కూడా చాలా త్వరగా ఒక అభిప్రాయానికి వచ్చేస్తారు. ఎవరో చెప్పింది విని లక్షలు ఫీజులకింద కట్టేసి కోచింగ్ బాగోలేక వృధ పడుతుంటారు. ఒకతను నా వద్దకు వచ్చి 'సార్, హైదరాబాద్‌లో సివిల్స్‌కి కోచింగ్‌కి ఒక మంచి సంస్థను సూచించండి! అని అడిగాడు. 'నేనన్నాను, మొదటిగా మీకు కొంత నాలెడ్జ్ ఉండాలి లేదా తెచ్చుకోవాలి. అనంతరం కూడా డైరెక్ట్‌గా వెళ్ళి ఇన్‌స్టిట్యూట్‌లో జాయిన్ కావద్దు. నాలుగైదు కోచింగ్ సెంటర్స్‌కి వెళ్ళి ముందు డెమోలు చూడాలి. తద్వారా మీకున్న పరిజ్ఞానంలో కొద్దిగా పరీక్ష జరుగుతుంది. అనంతరం మీ సీనియర్స్‌ని అడగాలి. వాకబు చేయాలి, ఆ తరువాతే జాయిన్ కావాలి' అన్నాను. బట్ అతను వెళ్ళి నేను చెప్పినవి ఏమీ ఫాలో అవ్వకుండానే ఒక కోచింగ్ సెంటర్‌లో జాయిన్ అయిపోయాడు.

ఒక నెల తరువాత ఫోన్ చేసి లక్షన్నర పోగొట్టుకున్నాను. కోచింగ్ బాగోలేదు సార్, సారీ సర్, మీరు చెప్పింది వినలేదు' అన్నాడు. అలానే నాకు తెలిసిన ఇద్దరు ముగ్గురు అమ్మాయిలు కూడా ఇలానే పైకం కట్టి ఆనక స్టడీ హాళ్ళను ఆశ్రయిం చారు. అందుకనే అంటాను, అంత త్వరగా ఒక అభిప్రాయానికి రాకూడదు. అభిప్రాయానికి వస్తే ఆగకూడదు.

**పిల్లల అభిప్రాయాలు పట్టించుకోవాలి...**

లక్షలు, లక్షలు ఫీజులు కట్టే దగ్గర తల్లిదండ్రులే త్వరపడి కదుతున్నారు. తమ బిడ్డకు సివిల్స్ ఇంట్రస్ట్ ఉందా? లేదా? అని కూడా చూడడం లేదు. కనీసంలో కనీసం పిల్లల అభిప్రాయాలను కూడా అడగడం లేదు. బలవంతంగా బిడ్డలను ఒప్పించి జాయిన్ చేసేస్తున్నారు. ఎక్కడో ఒక్కరూ..అరా... మాత్రమే బిడ్డల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుంటున్నారు. మిగిలిన తల్లిదండ్రులు మాత్రం నా బిడ్డ కలెక్టర్ కావాలి అన్న కాంక్షతో ఎవరి అభిప్రాయాలు పరిగణనలోనికి తీసుకోకుండా త్వరపడి ఒక అభిప్రాయానికి వచ్చి జాయిన్ చేసేస్తున్నారు. నేను బాగా గమనించిన వానిలో ఇది ఒకటి. కనుక అభిప్రాయాలు వంద ఉంటాయి. కానీ మన నిర్ణయం మాత్రం ధృడంగా ఒకటే ఉండాలి. అది తల్లి దండ్రులయినా గానీ, ఉద్యోగార్థులయినా గాని.



హిస్టరీ రఫీసార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## గ్రూప్-2 ప్రాక్టీస్ ప్రశ్నలు (మోడ్రన్ ఆంధ్రా)

**1. ఆంధ్రరాష్ట్ర పటాన్ని ఉన్నవ లక్ష్మీనారాయణతో కలసి జొన్నవిత్తుల గురునాథం దేశాభిమాని పత్రికలో తొలిసారిగా ముద్రించారు. కాగా జొన్నవిత్తుల గురునాథం ప్రొఫెసర్ గా పనిచేసిన విద్యాకేంద్రం ఏది?**
1. గుంటూరు హిందూ కాలేజి
2. గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాల
3. మచిలీపట్నం హిందూ కళాశాల
4. మచిలీపట్నం నోబుల్ కళాశాల

**2. ఆంధ్రా విశ్వవిద్యాలయానికి విశాఖపట్నం బీచ్ రోడ్డున 1000 ఎకరాలను దానం చేసిన రాయగడ రాజా పేరేది?**
1. భూపతి రాజు వెంకటపతిరాజు
2. రాజా విక్రమేంద్ర వర్మ
3. రాజా విక్రమ వర్మ
4. రాజ మను విక్రమ వర్మ

**3. ఆంధ్ర ప్రదేశ్ మొదటి శాసనసభ స్పీకర్ ఎవరు?**
1. కోకా సుబ్బారావు
2. అయ్యదేవర కాళేశ్వరరావు
3. సీఎం త్రివేది
4. రొక్కం లక్ష్మీనరసింహం దొర

**4. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుని తొలి దశలో అసలే అంగీకరించని పార్టీ ఈ క్రింది వానిలో ఏది?**
1. జస్టిస్ పార్టీ
2. కాంగ్రెస్ పార్టీ
3. కమ్యూనిస్టు పార్టీ
4. కృషి కార్ లోక్ పార్టీ

**5. 1953 అక్టోబరు 1న ఏర్పడిన ఆంధ్రరాష్ట్రంలో మొత్తం ...... జిల్లాలున్నాయి.**
1. 10 2. 11
3. 21 4. 23

**6. ఒకవేళ ఆంధ్రారాష్ట్రం ఏర్పడితే రాజధానిగా దేనిని కృషికార్ లోక్‌పార్టీ నేత ఎన్.జి. రంగా సూచించారు?**
1. తిరుపతి 2. కర్నూలు
3. గుంటూరు 4. విశాఖపట్నం

**7. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కొరకు పొట్టి శ్రీరాములుకి ముందుగా ముప్పై రోజుల పాటు గొల్లపూడి సీతారామశాస్త్రి ఎక్కడ నిరాహార దీక్ష చేసారు?**
1. కర్నూలు 2. తిరుపతి
3. గుంటూరు 4. విశాఖపట్నం

**జవాబులు**

1)2, 2)2, 3)2, 4)1 5)2, 6)1, 7)3

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

(గత సంచిక తరువాయి....)

- గ్రామీణ ప్రాంతాల్లో తలసరి నెలకు రూ. 972 మరియు పట్టణ ప్రాంతాల్లో రూ. 1407 అనగా గ్రామీణ ప్రాంతాల్లో తలసరి రోజుకు రూ. 32, పట్టణ ప్రాంతాల్లో నెలకు రూ. 47.
- అనగా గ్రామాల్లో రూ. 32, మరియు నగరాల్లో రోజుకు రూ. 47 కంటే తక్కువ ఖర్చు చేసే వ్యక్తులు పేదలుగా పరిగణించబడతారు.
- 2011-12లో భారతదేశంలో పేదల సంఖ్య 29.5% ఉంది. అంటే ప్రతి పది మందిలో ముగ్గురు పేదలున్నారని రంగరాజన్ నేతృత్వంలోని కమిటీ పేర్కొంది.
- 2009-10లో పేదరికం 38.2% ఉండగా 2011-12లో 29.5% తగ్గింది.
- 2009-10లో పేదరికం 29.8% ఉండగా, 2011-12లో 21.9% తగ్గిందని అంచనా వేసిన టెండూల్కర్ నివేదికకు ఇది భిన్నంగా ఉంది.
- రంగరాజన్ కమిటీ గ్రామాల్లో పేదరికం 30.9%, పట్టణాల్లో 26.4%గా దేశం మొత్తం మీద 29.5%గా పేర్కొంది.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం 13.7%, గ్రామీణ పేదరికం 12.7%గా, పట్టణ పేదరికం 15.6%గా రంగరాజన్ కమిటీ పేర్కొంది.
- ఈ కమిటి ప్రకారం పేదరికం ఎక్కువగా ఉన్న మొదటి ఐదు రాష్ట్రాలు
  1. ఛత్తీస్‌ఘడ్ 47.9%
  2. మణిపూర్ 46.7%
  3. ఒడిశా 45.9%
  4. మధ్యప్రదేశ్ 44.3%
  5. జార్ఖండ్ 42.4%
- గోవా 6.3%, హిమాచల్ ప్రదేశ్ 10.9%లు తక్కువ పేదరికం గల రాష్ట్రాలుగా రంగరాజన్ కమిటీ పేర్కొంది.
- జనాభాలో 73.4%మంది పేదవారు నగరాల్లో ఉన్నట్లు కమిటీ పేర్కొంది.
- దేశంలో అత్యంత వెనుకబడిన జిల్లా ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్‌కాగా తెలంగాణలో మహబూబ్‌నగర్‌ను పేద జిల్లాగా ఈ కమిటీ పేర్కొంది.
- సురేష్ టెండూల్కర్ కమిటి సూచించిన ప్రకారం ఛత్తీస్‌ఘడ్ (39.9%), జార్ఖండ్ (36.9%)లు అత్యంత పేద రాష్ట్రాలు కాగా, గోవా (5.09%), కేరళ (7.05%)లు తక్కువ పేదరికం ఉన్న రాష్ట్రాలుగా పేర్కొనబడ్డాయి.
- దాద్రానగర్ హవేలీ (89.3%) ఎక్కువ పేదరికం ఉన్న కేంద్రపాలిత ప్రాంతం కాగా, అండమాన్ నికోబార్ దీవులు (1%) తక్కువ పేదరికం ఉన్న కేంద్రపాలిత ప్రాంతంగా పేర్కొనడింది.

**అరవింద్ పనగరియా కమిటీ :**

- పేదరికాన్ని అంచనా వేయడానికి నరేంద్రమోడీ ప్రభుత్వం మార్చి 16, 2015లో ప్రొఫెసర్ అరవింద్ పనగరియా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. వివేక్ దెబ్రాయ్, సుర్జీత్‌బల్లా, రతిన్ రాయ్, అనంత్ మొదలైన వారు ఈ కమిటీలో సభ్యులు.
- దారిద్ర్యరేఖకు నాలుగు ఎంపికలను వివరించింది. వాటిలో టెండూల్కర్ దారిద్ర్యరేఖతో కొనసాగడం, రంగరాజన్ దారిద్ర్యరేఖను అంగీకరించడం మరియు దిగువ 30% జనాభా పురోగతిని ట్రాక్ చేయడం వంటి అంశాలను సూచించింది.
- పట్టణ ప్రాంతాల్లో రోజువారీ వినియోగం రూ. 3.33 మరియు గ్రామీణ ప్రాంతాల్లో రూ. 27.20 దాటిన వ్యక్తులు పేదలుగా పరిగణించబడరని ఈ కమిటి పేర్కొంది.

**ప్రాక్టీస్ బిట్స్ :**

**1. జైల్ కాస్ట్ ఆఫ్ లివింగ్ ను మొదట ఎవరు ప్రవేశపెట్టారు?**
ఎ. మహాత్మాగాంధీ బి. జవహర్‌లాల్ నెహ్రూ
సి. దాదాబాయ్ నౌరోజీ డి. మహలనోబిస్
జవాబు : సి

**2. నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ ఏ సంవత్సరంలో ప్రారంభమైనది?**
ఎ. 2002 బి. 2003
సి. 2004 డి. 2021

**3. పేదరిక స్థాయిని కొలవడానికి కింది వాటిలో ఏది తోడ్పడుతుంది?**
ఎ. సేన్ ఇండెక్స్
బి. హెడ్ కౌంట్ నిష్పత్తి
సి. పేదరిక అంతర సూచిక డి. పైవన్నీ
జవాబు : డి

**4. 2011-12లో భారతదేశంలోని ఏ రాష్ట్రంలో పేదరికపు రేటు ఎక్కువగా ఉంది?**
ఎ. ఒడిశా బి. మధ్యప్రదేశ్
సి. బీహార్ డి. సిక్కిం
జవాబు : ఎ

**5. ఆర్థికవేత్తలు సాధారణంగా పేదవారిని దేని ఆధారంగా గుర్తిస్తారు?**
ఎ.వ్యయం బి. ఆదాయం
సి. జీవన ప్రమాణం డి. వృత్తి
జవాబు : డి

**6. మనదేశంలో పేదరికానికి ప్రధానకారణం ఈ క్రింది వానిలో**
ఎ. అవస్థాపన సదుపాయాల కొరత
బి. తక్కువస్థాయి మూలధనం
సి. అధిక జనాభా ఒత్తిడి డి. పైవన్నీ
జవాబు : డి

**7. ఈ క్రింది వానిలో ఏ కమిటీ ప్రత్యేకంగా తలసరి వినియోగ వ్యయం ఆధారంగా దారిద్ర్యరేఖను సిఫార్సు చేసినది?**
ఎ. సురేష్ టెండూల్కర్ కమిటి
బి. లక్డావాలా కమిటి
సి. రంగరాజన్ కమిటి డి. అలగ్ కమిటి
జవాబు : బి

**8. భారతదేశంలో పేదరికాన్ని అంచనా వేయడానికి ఈ క్రింది వాటిలో ఏ కమిటీకి సంబంధం లేదు?**
ఎ. అలగ్ కమిటి
బి. రంగరాజన్ కమిటి
సి. అశోక్ మెహతా కమిటి
డి. లక్డావాలా కమిటి
జవాబు : సి

**9. ఏ కమిటి సిఫార్సులపై ఆధారపడి నాబార్డ్ స్థాపించబడినది?**
ఎ. ఎమ్ఎల్ దంత్వాలా కమిటి
బి. సి. రంగరాజన్ కమిటి
సి. బి. శివరామన్ కమిటి
డి. అశోక్ మెహతా కమిటి
జవాబు : సి

**10. ఏ కమిటి సిఫార్సులపై ఆధారపడి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు స్థాపించబడినాయి?**
ఎ. నరసింహ కమిటి బి. కేల్కర్ కమిటి
సి. రేఖీ కమిటి డి. దేశాయ్ కమిటి
జవాబు : ఎ

**11. అంతర్జాతీయ దారిద్ర్యరేఖకు దిగువున నివసిస్తున్న వారిలో ఎక్కువమంది ఈ క్రింది ప్రాంతం నుండి ఉన్నారు?**
ఎ. లాటన్ అమెరికా మరియు కరేబియన్
బి. యూరప్ మరియు తూర్పు ఆసియా
సి. సబ్ సహారా ఆఫ్రికా డి. పైవన్నీ
జవాబు : సి

**12. 1993లో ఐక్యరాజ్యసమితి ఏ రోజును అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవంగా ప్రకటించింది?**
ఎ. జనవరి 17 బి. ఫిబ్రవరి 17
సి. అక్టోబరు 17 డి. నవంబరు 17
జవాబు : సి

**13. ప్రస్తుత కాలములో భారతదేశ పేదరిక జనాభా శాతం?**
ఎ. తగ్గుతున్నది బి. పెరుగుతున్నది
సి. స్థిరంగా ఉంది
డి. క్షీణిస్తున్న రేటులో పెరుగుతున్నది.




జవాబు : ఎ

**14. ఆదాయం స్థిరంగా ఉండేందుకు పి-ఇండెక్స్ అను భావనను ప్రతిపాదించినవారు?**
ఎ. బర్ధన్ బి. పి.డి. ఓజా
సి. బి.ఎస్. మిన్హాస్ డి. అమర్త్యసేన్
జవాబు : డి

**15. ఈ క్రింది వాటిలో ఏ కమిటీ ప్రత్యేకంగా పోషకాహార అవసరాల ఆధారంగా దారిద్ర్యరేఖను సిఫారసు చేసింది?**
ఎ. సురేష్ టెండూల్కర్ కమిటి
బి. రంగరాజన్ కమిటి సి. అలగ్ కమిటి
డి. లక్డావాలా కమిటి
జవాబు : సి

**16. భారతదేశంలో దారిద్ర్యరేఖను అంచనా వేయడానికి ఏ కమిటి సిఫార్సులు అనుసరించబడుతున్నాయి?**
ఎ. కేల్కర్ కమిటి
బి. టెండూల్కర్ కమిటి
సి. లక్డావాలా కమిటి
డి. నేషనల్ ప్లానింగ్ కమిటి
జవాబు : సి

**17. భారత ప్రభుత్వం జాతీయ ఆదాయ కమిటిని ఏ సంవత్సరంలో నియమించినది?**
ఎ. 1949 బి. 1951
సి. 1956 డి. 1961
జవాబు : ఎ

**18. సురేష్ టెండూల్కర్ కమిటి ప్రకారము 2009లో దేశంలో దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న గ్రామీణ ప్రాంతాల ప్రజల నెలసరి తలసరి ఆదాయం ఎంతగా నిర్ణయించబడినది?**
ఎ. 672.80 బి. రూ. 633.80
సి. రూ.643.80 డి. రూ.816

- జవాబు : ఎ
- వివరణ :
  సురేష్ టెండూల్కర్ కమిటి ఇదివరకు ఉన్న కమిటీలు ఉపయోగించిన యూనివర్సల్ రిఫరెన్స్ పీరియడ్‌కు భిన్నంగా మిక్స్‌డ్ రిఫరెన్స్ పీరియడ్‌ను ఉపయోగించినది.
- ఈ పద్ధతిని ఉపయోగించి దారిద్ర్యరేఖను నిర్వచించినది. దీనిప్రకారము 2004-05 నుండి గ్రామీణ ప్రాంతాల్లో తలసరి నెలకు 446.68 రూపాయలు పట్టణ ప్రాంతాల్లో రూ. 578.80.
  2009-10లో గ్రామీణ ప్రాంతాల్లో రూ.672.80గా, పట్టణ ప్రాంతాల్లో రూ.859.60గా ఉంది.
  2010-11లో గ్రామీణ ప్రాంతాల్లో రూ.816, పట్టణ ప్రాంతాల్లో రూ.1000/-గా ఉంది.

**19. జవహర్ రోజ్‌గార్ యోజన అనునది**
ఎ. పేదరికపు నిర్మూలన కార్యక్రమం
బి. పర్యావరణ సంరక్షణ కార్యక్రమం
సి. పట్టణాల్లో గృహవసతి కార్యక్రమం
డి. ప్రాంతీయాభివృద్ధి కార్యక్రమం
జవాబు : ఎ

**20. భారతదేశంలో జాతీయ సామాజిక సహాయ పథకంను స్థాపించిన సంవత్సరం**
ఎ. 1984 బి. 1994
సి. 2004 డి. 1999
జవాబు : ఎ

**21. దారిద్ర్యరేఖను అంచనా వేయడానికి ఆహారంలోని కేలరీల (శక్తి)ని ఆధారంగా చేసుకున్నవారు**
ఎ. అమర్త్యసేన్ బి.దండేకర్ మరియు రథ్
సి. జె.కె. మెహతా డి.టి.ఎస్. శ్రీనివాసన్
జవాబు : బి

**22. పేదరిక రేఖకు దిగువున అధిక శాతం పేదలున్న రాష్ట్రం ఈ క్రింది వానిలో**
ఎ. గుజరాత్ బి. హర్యానా
సి. పంజాబ్ డి. బీహార్
జవాబు : డి

**23. భారతదేశంలో పేదవారి సామాజిక భద్రతకు సంబంధించిన పథకం ఈ క్రింది వానిలో ఏది?**
ఎ. జనశ్రీ భీమా యోజన
బి. అంత్యోదయ యోజన
సి. భీమా గ్రామీణ యోజన
డి. పిఎమ్ కౌశల్ వికాస యోజన
జవాబు : బి

**24. మనదేశంలో పేదరిక నిర్మూలన వ్యూహంలో ఈ క్రింది ఏ అంశం ప్రాధాన్యతను సంతరించుకుంది?**
ఎ. ఉపాధి మరియు ఆదాయాల కల్పన
బి. తలసరి ఆదాయ వృద్ధిరేటు
సి. ఆదాయ పునఃపంపిణీ డి. సమ్మిళిత వృద్ధి
జవాబు : ఎ

**25. గిని సూచికకు సంబంధించి సరైన అంశం**
ఎ.దీనిని ఇటలీ దేశస్తుడు గిని 1905లో ప్రవేశపెట్టాడు
బి.ఈ సూచి ఆధారంగా లారెంజ్ వక్రరేఖ నిర్మించబడినది.
సి. గిని సూచి విలువ 0-1మధ్య ఉంటుంది.
డి.గిని సూచి 1 అయితే (ఎక్కువ ఉంటే) ఆదాయ అసమానతలు అధికం
ఇ. పైవన్నీ
జవాబు : ఇ



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

**1. Tenali Rama Krishna was very famous for his wit.**
In this sentence **Very - ? and His - ?** are...
1. Adverb, Adjective
2. Adjective, Adjective
3. Adjective, Pronoun
4. Adverb, Pronoun

**2. He had a huge garden in his back-yard.**
**Backyard -?**
1. Noun 2. Pronoun
3. Adverb 4. Adjective

**3. She had to draw water from a deep well to water the trees.**
**1. water - ? 2. water - ?**
1. Noun, Noun 2. Noun, Verb
3. Verb, Noun 4. Verb, Verb.

**4. While watering his garden, he saw two thieves hiding in the bushes.**
This is a/an :
1. Simple sentence
2. Complex Sentence
3. Compound Sentence
4. Complex – Compound Sentence.

**5. He saw two thieves hiding in the bushes. Hiding - ?**
1. Gerund
2. Present participle – verb
3. Present Participle – adjective
4. Verbal Noun.

**6. Quickly he got an idea. (Quickly - ?)**
1. Adverb of manner
2. Adverb of Frequency
3. Adverb of place
4. Adverb of degree.

**7. I heard that a .................................... of thieves have entered the city.**
1. mob 2. Spectators
3. gang 4. squad

**8. Choose the word without suffix.**
1. famous 2. Kingdom
3. Gardens 4. Evening.

**9. All our valuable things ...................... (keep) in this box by us.**
1. Will keep
2. will have kept 3. will be kept
4. will be keeping.

**10. Choose the adjctive forming suffix among the following :**
1. –tion 2. –dom
3. –ful 4. –ness

**11. He was very famous for his wit and sense of humor.**
**Choose the incorrect statement regarding above sentence.**
1. This sentence has three nouns.
2. This sentence has two pronouns.
3. This sentence has two adjectives.
4. This sentence has one adverb.

**12. The students heard the conversation and became very happy.**
This sentence has :
1. Two main clauses
2. Two dependent Clauses.




3. One noun clause, one main clause.
4. One subordinate clause, one dependent clause.

**13. They waited patiently for Rama Krishna and his wife to put the box into the well.**
**This is a/an :**
1. Simple Sentence
2. Complex Sentence
3. Compound Sentence
4. Complex – compound Sentence.

**14. They packed the box. (Make it negative)**
1. They did not pack the box.
2. They did not packed the box.
3. They were not packed the box.
4. They had not packed the box.

**15. The couple entered .................. the house and slept.**
1. to 2. in
3. into 4. No preposition.

**16. After sometime, the audience rushed to the stadium.**
**After - ?**
1. Noun 2. Adverb
3. Preposition 4. Conjunction.

**17. They drew water from the well to get the treasure box ........................**
1. in 2. above
3. out 4. off

**18. They got the box. (Make it passive voice)**
1. The box was got by them.
2. The box is gotten by them.
3. They were gotten by the box,
4. The box had gotten by them.

**19. They were extremely shocked.**
**The word "Extremely" describes about :**
1. a noun 2. an adjective
3. a verb 4. an adverb

**20. Which of the following is a proper noun?**
1. Chocolate 2. Car
3. Samsung 4. Man

**21. What does not get a capital letter?**
1. Names of places 2. The word I
3. Names of holidays
4. All the middle of a sentence.

**22. Which plants are there?**
**"Which" in the above sentence is a/an :**
1. Pronoun 2. adverb
3. Adjective 4. Preposition.

**23. Do you have a bike?**
**make it negative.**
1. You have not a bike
2. Don't you have a bike?
3. Do you have not a bike?
4. You do not have a bike.

**24. What kind of .................. plant would you like to grow?**
1. a 2. an
3. the 4. No article.

**25. I want to reward both of you.**
**Both - ?**
1. Personal Pronoun
2. Indefinite pronoun
3. Relative Pronoun
4. Emphatic Pronoun

**26. Choose the suffix in the word "thieves".**
1. –s 2. –es
3. –ves 4. –eves.

**27. Thank you friends for helping my brother.**
The subject of the above sentence is :
1. you 2. I
3. friends 4. brother

**28. She says, "It will be safe here".**
Make it indirect speech.
1. She said that it would be safe there.
2. She said that it will be safe there.
3. She says that that will be safe there.
4. She tells that it would be safe there.

**29. Don't throw stones ........................ the dogs.**
1. to 2. at
3. in 4. on

**30. They were angry to see just some stones in the box. (some-?)**
1. Indefinite pronoun
2. Numerical adjective
3. Qualitative adjective
4. Quantitative adjective.

## ANSWERS

1.1, 2.1, 3.2, 4.1, 5.2, 6.1, 7.3, 8.4, 9.3, 10.3, 11.2, 12.1, 13.1, 14.1, 15.4, 16.3, 17.3, 18.1, 19.2, 20.3, 21.4, 22.3, 23.2, 24.4, 25.2, 26.3, 27.2, 28.3, 29.2, 30.2



**Karthik Nitturu**
English Faculty
Anantapur

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

## డిసెంబరులో జరగనున్న పరీక్షల తేదీలు - వివరాలు

| నియామక పరీక్ష | నిర్వహణ తేదీ |
|---|---|
| క్లాట్ 2025 | డిసెంబరు 1 |
| ఐడీబీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ | డిసెంబరు 1 |
| ఆర్ఆర్బి ఆర్పిఎఫ్ ఎస్సై ఎగ్జామ్ | డిసెంబరు 2,3,9,12,13 |
| యూబీఐ లోకల్ బ్యాంక్ ఆఫీసర్ ఎగ్జామ్ | డిసెంబరు 4 |
| ఏపీ ఎన్ఎంఎంఎస్ ఎగ్జామ్ | డిసెంబరు 8 |
| ఎస్ఎస్సి జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ ఎగ్జామ్ | డిసెంబరు 9 |
| ఎస్ఎస్సీ స్టెనోగ్రాఫర్ ఎగ్జామ్ | డిసెంబరు 10,11 |
| సీటెట్ డిసెంబరు 2024 ఎగ్జామ్ | డిసెంబరు 14 |
| ఐబీపీఎస్ స్పెషలిస్ట్ ఆఫీసర్ మెయిన్స్ | డిసెంబరు 14 |
| టీజీపీఎస్సీ గ్రూప్-2 ఎగ్జామ్ | డిసెంబరు 15,16 |
| ఆర్ఆర్బీ జూనియర్ ఇంజనీర్ ఎగ్జామ్ | డిసెంబరు 16,17,18 |
| ఆర్ఆర్బీ టెక్నీషియన్ (గ్రేడ్-1,3) ఎగ్జామ్ | డిసెంబరు 19,20,23,24,26,28,29 |
| తెలంగాణ ఎంపీహెచ్ఏ (ఎఫ్) ఎగ్జామ్ | డిసెంబరు 29 |

# AP TET Paper IIA

## Prevoius Paper (Held on 17/10/2024)

(గత సంచిక తరువాయి.....)

**48. 'దృష్టి' ఈ పదానికి వికృతి**
1. దిస్టి 2. దిష్ట
3. దిట్ట 4. దిష్టె

**49. శార్దూల పద్యానికి సంబంధించని దానిని గుర్తించండి**
1. యతిస్థానం 13వ అక్షరం
2. ప్రాసయతి వేయవచ్చును
3. మొత్తం అక్షరాలు 19
4. ప్రాసనియమం కలదు.

**50. 'మనుషుల గుంపు, ఏనుగు' పదాలు నానార్థాలుగా గల పదం**
1. గ్రామము 2. సమాజం
3. సమితి 4. సమవేతము

**51. 'నీవు పరీక్ష బాగా రాయి' ఈ వాక్యంలో 'నీవు' అనేది**
1. ఉత్తమ పురుష ఏకవచనం
2. ప్రథమ పురుష బహువచనం
3. మధ్యమ పురుష ఏకవచనం
4. మధ్యమపురుష బహువచనం

**52. సంధి జరిగే రెండు పదాలలో పరపదంలోని మొదటి అచ్చును ఇలా అంటారు.**
1. పరస్వరం 2. పూర్వస్వరం
3. పూర్వపదం 4. పరపదం

**53. ఒక వ్యక్తి జీవితంలో సంఘటనల మధ్య సంబంధాన్ని కళాత్మకంగా చిత్రించే ప్రక్రియ**
1. వ్యాసం 2. కథానిక
3. అనువాదం 4. ఆత్మకథ

**54. 'నాన్నకు రాయని ఉత్తరం' కథా సంపుటి వీరి రచన**
1. పాలదుగు సత్యవతి
2. పవని నిర్మల ప్రభావతి
3. పింగళి బాలాదేవి
4. ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ

**55. సాందీపుడు గురువు. శ్రీ కృష్ణుడు శిష్యుడు. సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మారిస్తే**
1. సాందీపుడు గురువు కానీ శ్రీకృష్ణుడు శిష్యుడు కాదు.
2. సాందీప శ్రీకృష్ణులు గురుశిష్యులు
3. సాందీపుడు శ్రీకృష్ణుడు శిష్యగురువులు
4. సాందీపుడు గురువు శ్రీకృష్ణుడు శిష్యుడు

**56. 'పెడ చెవిన పెట్టు' జాతీయాన్ని ఈ అర్థంలో ఉపయోగిస్తారు.**
1. చెప్పిన విషయాన్ని గ్రహించడం
2. చెప్పిన విషయాన్ని అర్థం చేసుకోవటం
3. చెప్పిన విషయాన్ని నిర్లక్ష్యం చేయడం
4. చెప్పక పోవటం

**57. 'సుగ్రీవ విజయం'**
1. తొలి నవల 2. తొలి నాటకం
3. తొలి ప్రబంధం 4. తొలి యక్షగానం

**58. 'నాకు తెలుసు' అని వృద్ధుడన్నాడు. ఈ వాక్యానికి పరోక్ష కథనం**
1. నాకు తెలుసని వృద్ధుడనలేదు.
2. అతనికి తెలుసని వృద్ధుడన్నాడు
3. తనకు తెలుసని వృద్ధుడన్నాడు
4. 'తనకు తెలయదని' వృద్ధుడు అన్నాడు.

**59. 'సరభసోత్సాహం' పదంలోని సంధి**
1. యణాదేశసంధి 2. వృద్ధిసంధి
3. గుణసంధి 4. యడాగమసంధి

**60. సజ్జన సాంగత్యం ఎప్పటికీ మంచిదని చెప్పడమే ఉద్దేశంగా గల పాఠం**
1. సందేశం 2. పయనం
3. ధన్యుడు 4. జానపదుని జాబు

**61. క్రింది వానిలో విషయతంత్ర పరీక్షల ప్రయోజనం కానిది?**
1. జవాబు వ్రాయడానికి తక్కువ సమయం పడుతుంది.
2. వ్రాతలో వేగం, శైలి ప్రభావం ఈ పరీక్షలపై ఉంటుంది.
3. ఈ పరీక్షలు విశ్వసనీయత కల్గి ఉంటాయి.
4. ఈ పరీక్ష నిర్వహణ సులభం

**62. ఒక నికష ఇద్దరిచే మూల్యాంకనం చేయబడింది. 2వ మూల్యాంకనంలో ప్రతి విద్యార్థి యొక్క మొదటి గణనకు మూడు గణనలు పెరిగినట్లు కనుగొనబడింది. అయిన ఆ నికషకు ................ కలదు.**
1. సప్రమాణత 2. వస్త్వాశ్రయత
3. విశ్వసనీయత 4. నిర్వహణా సౌలభ్యత

**63. ఈ క్రింది వానిలో ఏవి 'విద్యాప్రణాళికా నిర్మాణ సూత్రాలు'గా పరిగణించబడతాయి?**
ఎ. ప్రయోజన విలువ బి. సన్నాహ విలువ
సి. కఠినతా సూత్రం డి. వ్యాసక్తి సూత్రాలు
1. ఎ,బి,సి 2. బి,సి,డి
3. సి,డి,ఎ 4. ఎ,బి,సి & డి

**64. సాత్విక్ అనే 7వ తరగతి విద్యార్థి 'వృత్తాన్ని గీసాడు'. ఇందులో సాధింపబడిన లక్ష్యం**
1. జ్ఞానం 2. అవగాహన
3. అన్వయం 4. నైపుణ్యం.

**65. 'సంశ్లేషణ పద్ధతి' గుణాలు**
ఎ. సంక్షిప్తం బి. సమాచారాత్మకం
సి. సమస్యల సాధన మందకొడిగా ఉండును.
1. ఎ,సి 2. ఎ,బి
3. బి,సి 4. ఎ,బి,సి

**66. 'పై' విలువ సుమారుగా 3.1416 అని మొదటిసారిగా తెలియజేసిన గణిత శాస్త్రవేత్త**
1. అరిస్టాటిల్ 2. ఆర్యభట్ట
3. యూక్లిడ్ 4. పైథాగరస్

**67. విద్యుత్ ప్రవాహ లీకేజీ వల్ల ఏర్పడే విద్యుత్ షాక్ నుండి మనల్ని రక్షించుకోవటానికి మనం**
1. భవనాలకు ఎర్తింగ్ అమర్చాలి.
2. భవనాలకు తటిద్వాహకాలను అమర్చాలి.
3. భవనాలను ఎత్తులో నిర్మించాలి.
4. భవనాలను విద్యుత్ బంధక పదార్థంతో నిర్మించాలి.

**68. ఒక వస్తువు నిట్టనిలువుగా పైకి కదులు తున్నపుడు దాని త్వరణం మరియు వేగాల మధ్య కోణం**
1. $0^0$ 2. $90^0$
3. $180^0$ 4. $270^0$

**69. పరమాణు సంఖ్య 13గా గల మూలకం యొక్క కెర్నెల్‌లో గల ఎలక్ట్రాన్ల సంఖ్య**
1. 13 2. 12
3. 10 4. 3

**70. లోహాలు, సోడియం హైడ్రాక్సైడ్‌తో చర్య జరిపి ఏర్పరచునది**
1. కార్బన్ మోనాక్సైడ్ వాయువు
2. ఆక్సిజన్ వాయువు
3. కార్బన్ డయాక్సైడ్ వాయువు
4. హైడ్రోజన్ వాయువు

**71. బోర్-బ్యూరీ ప్రకారం కర్పరం-ఎన్ లో నింపగలిగే గరిష్ఠ ఎలక్ట్రాన్ల సంఖ్య**
1. 2 2. 18
3. 8 4. 32

**72. చర్య-ప్రతిచర్య బలాలు**
1. ఒకే వస్తువు పై పనిచేస్తాయి
2. భిన్న వస్తువులపై పనిచేస్తాయి
3. ఒకే దిశలో పనిచేస్తాయి
4. విభిన్న రేఖల వెంబడి పనిచేస్తాయి.

**73. అంతరాళంలో ఒక బిందువు వద్ద ద్రవ్యరాశి, బారానికి సమానమైతే గురుత్వత్వరణం (జి) విలువ**
1. 0 2. 9.8 మీ/సె2
3. అనంతం 4. 1

**74. ధ్వని ప్రకంపనలను గ్రహించే మానవ చెవిలోని భాగం**
1. కాక్లియా 2. స్వరతంత్రులు
3. పిన్నా 4. కర్ణభేరి

**75. వెనిగర్‌కు ఒక చిటికెడు బేకింగ్ సోడా కలిపారు. ఈ చర్యలో వెలువడే వాయువు**
1. కార్బన్ డయాక్సైడ్ 2. కార్బన్ మోనాక్సైడ్
3. హైడ్రోజన్ 4. ఆక్సిజన్



**76. నేలబొగ్గు నుండి తయారు చేయలేని పదార్థం**
1. కోక్ 2. కోల్‌తార్
3. కోల్‌గ్యాస్ 4. పారాఫిన్

**77. ఒక వాహకం యొక్క నిర్దిష్ట వైశాల్యం గుండా నిమిషానికి 30 సిల ఆవేశం చలించిన, దానిలో ప్రవహించే విద్యుత్ ప్రవాహ పరిమాణం**
1. 0.5ఎ 2. 30ఎ
3. 2ఎ 4. 1/30 ఎ

**78. సమబాహు పట్టకములో కనిష్ట విచలన కోణం 40 డిగ్రీలు అయిన పతన కోణం విలువ**
1. 100 డిగ్రీలు 2. 20 డిగ్రీలు
3. 50 డిగ్రీలు 4. 40 డిగ్రీలు

**79. క్రింది వానిలో నిర్జీవ అంశాలను గుర్తించండి.**
ఎ. మొక్కలు బి. నీరు
సి. జంతువులు డి. గాలి.
1. ఎ,బి 2. బి,సి
3. బి,డి 4. ఎ,సి

**80. విటమిన్ డి లభించే వనరులు**
ఎ. వెన్న బి. గుడ్లు
సి. గోధుమ డి. చిక్కుడు
1. ఎ మరియు బి 2. బి మరియు డి
3. ఎ మరియు సి 4. సి మరియు డి

**81. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2005-2015 కాలాన్ని దేనిపై కార్యాచరణకు అంతర్జాతీయ దశాబ్దంగా ప్రకటించింది.**
1. జీవం కోసం జలం
2. ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు 3. జీవ వైవిధ్యం
4. సుస్థిరాభివృద్ధి కోసం జలం

**82. పంటకాలపు పండుగలను గుర్తించండి.**
ఎ. హోళీ బి. దీపావళి
సి. ఏరువాక డి. సంక్రాంతి
1. సి మాత్రమే 2. డి మాత్రమే
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, డి

**83. క్రింది వానిని జతపరచండి.**
ఎ. రిసర్పిన్ 1. మత్తుమందు
బి. స్కోపోలమైన్ 2. నాడీ వ్యవస్థ ఉత్తేజ కారకం
సి. పైరిత్రాయిడ్‌లు 3. పాము కాటుకి మందు
డి. కెఫెన్ 4. కీటకనాశనులు
1. ఎ-3, బి-4, సి-1, డి-2
2. ఎ-2, బి-1, సి-3, డి-4
3. ఎ-3, బి-1, సి-4, డి-2
4. ఎ-2, బి-3, సి-4, డి-1

**84. జనకుల యుగ్మ వికల్పకాలాలలో ఏదో ఒక కారకం యదేచ్ఛగా సంతతికి అందించబడుతుంది. ఇది**
1. బహిర్గతత్వ సూత్రం
2. స్వతంత్ర వ్యూహన సూత్రం
3. ఆర్జిత గుణాల అనువంశికతా సూత్రం
4. పృథక్కరణ సూత్రం

**85. బెండు కణాలను నిర్జీవంగా, కణాంతరావకాశాలు లేకుండా దగ్గరగా మరియు నీరు, గాలి చొర బడకుండా చేయు పదార్థం**
1. సెల్యులోజ్ 2. లిగ్నిన్
3. పెక్టిన్ 4. సూబరిన్

**86. సరికాని వాక్యాన్ని గుర్తించండి**
1. తేనె యొక్క నాణ్యత అందుబాటులోని పచ్చిక బయళ్ళపై ఆధారపడును.
2. ఇండియన్ బీ లకు, ఇతర తేనెటీగల కంటే అధికంగా తేనెను సేకరించే సామర్థ్యం ఉంది.
3. తేనె తుట్టెలు మైనానికి వనరులు.
4. ఇటాలియన్ రకానికి చెందిన ఎపిస్‌మెల్లీఫెరా ను వాణిజ్యపరంగా అధిక తేనె ఉత్పత్తికి వినియోగిస్తారు.

**87. పంచ్‌మర్హి జీవావరణ రిజర్వ్‌లో కల వన్యప్రాణి అభయారణ్యం**
1. మధుమలై అభయారణ్యం
2. బోరి అభయారణ్యం
3. చిన్నార్ అభయారణ్యం
4. గోవింద్ అభయారణ్యం

**88. హార్దిక వలయంలో 'లబ్' శబ్దం దీని వలన ఉత్పత్తి అగును.**
1. ద్విహిక మరియు పుపుస కవాటాలు తెరుచుకొనుట
2. త్రిపత్ర, ద్విపత్ర కవాటాలు తెరుచుకొనుట.
3. త్రిపత్ర, ద్విపత్ర కవాటాలు మూసుకొనుట.
4. ద్విహిక మరియు పుపుస కవాటాలు మూసుకొనుట.

**89. ప్రకటన (ఎ) - చలన దశలో సెంట్రోమియర్ చీలి రెండు క్రొమాటిడ్‌లు వేరగును.**
**కారణం (ఆర్) - సెంట్రోమియర్‌లను అంటి ఉన్న కండె తంతువులు సంకోచించి క్రొమాటిడ్లను ధృవాల వైపు లాగును.**
**సరైన జిచ్చికాన్ని ఎన్నుకోండి.**
1. ఎ మరియు ఆర్ రెండూ సత్యం, ఆర్, ఎ కి సరైన వివరణ
2. ఎ మరియు ఆర్ రెండూ సత్యం, ఆర్, ఎ కి సరైన వివరణ కాదు.
3. ఎ సత్యం, ఆర్ అసత్యం
4. ఎ అసత్యం, ఆర్ సత్యం.

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 48)1, | 49)2, | 50)2, | 51)3, | 52)1, | 53)2, |
| 54)3, | 55)2, | 56)3, | 57)4, | 58)3, | 59)3, |
| 60)3, | 61)2, | 62)3, | 63)4, | 64)4, | 65)2, |
| 66)2, | 67)1, | 68)3, | 69)3, | 70)4, | 71)4, |
| 72)2, | 73)4, | 74)4, | 75)1, | 76)4, | 77)1, |
| 78)3, | 79)3, | 80)1, | 81)1, | 82)4, | 83)3, |
| 84)4, | 85)4, | 86)2, | 87)2, | 88)3, | 89)1 |

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP JUNE

(గత సంచిక తరువాయి....)

**71. ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం 'మిషన్ నిశ్చయ్'ని ప్రారంభించింది?**
1. హర్యానా 2. పంజాబ్
3. ఉత్తరాఖండ్ 4. గుజరాత్

**72. ఆగస్ట్‌లో బహుళజాతి ఎయిర్ ఎక్సర్‌సైజ్ 'తరంగ్ శక్తి 2024'ని ఏ దేశం నిర్వహించనుంది?**
1. జర్మనీ 2. స్పెయిన్
3. ఫ్రాన్స్ 4. భారతదేశం

**73. నగరంలో స్థిరమైన వ్యర్థ పదార్థాల నిర్వహణను సాధించేందుకు గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ (GCC)కి ఇటీవల ఏ సంస్థ మద్దతు ఇచ్చింది?**
1. UNEP
2. ప్రపంచ బ్యాంకు
3. UNDP
4. IMF

**74 .ఇటీవల వార్తల్లో కనిపించే 'ఏడెస్ ఆల్బోపిక్టస్' అంటే ఏమిటి?**
1. దోమ 2. స్పైడర్
3. కప్ప 4. చీమ

**75 .మత్స్య 6000, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఏ ఇన్స్టిట్యూట్ ద్వారా అభివృద్ధి చేయబడింది?**
1. రూర్కీ
2. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (NIOT), చెన్నై
3. కాన్పూర్
4. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ

**76. ఇటీవల, భారతదేశం మరియు యుఎస్ మధ్య క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ (iCET) చొరవ యొక్క రెండవ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?**
1. న్యూఢిల్లీ 2. చెన్నై
3. హైదరాబాద్ 4. జైపూర్

**77.ఇటీవల వార్తల్లో చూసిన డిజిటల్ హెల్త్ ఇన్సెంటివ్ స్కీమ్ ఏ కార్యక్రమం కింద ప్రారంభించబడింది?**
1. మిషన్ ఇంద్రధనుష్
2. యూనివర్సల్ హెల్త్ కేర్
3. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్
4. ప్రధాన మంత్రి స్వస్త్య సురక్ష యోజన

**78.ఇటీవల వార్తల్లో చూసిన 'ప్లానెట్ నైన్' అంటే ఏమిటి?**
1. మన సౌర వ్యవస్థ యొక్క బయటి ప్రాంతంలో ఒక ఊహాత్మక గ్రహం
2. నెప్ట్యూన్ యొక్క చంద్రుడు
3. కైపర్ బెల్ట్ నుండి తోకచుక్కలు
4. శని యొక్క కొత్తగా కనుగొనబడిన చంద్రుడు

**79.ఇటీవల వార్తలలో 'SDG 7' యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి?**
1. అణుశక్తి అభివృద్ధిని ప్రోత్సహించండి
2. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను 50% తగ్గించండి
3. అందరికీ సరసమైన, నమ్మదగిన, స్థిరమైన మరియు ఆధునిక శక్తికి ప్రాప్యతను నిర్ధారించండి
4. ప్రపంచవ్యాప్తంగా శిలాజ ఇంధన ఉత్పత్తిని పెంచండి

**80."జాయింట్ కమ్యూనిక్యూ ఆన్ ఎ పీస్ ఫ్రేమ్‌వర్క్", ఇటీవల ఏ రెండు దేశాల సందర్భంలో వార్తల్లో కనిపించింది?**
1. భారతదేశం మరియు నేపాల్
2. ఇరాన్ మరియు ఇరాక్
3. భారతదేశం మరియు చైనా
4. రష్యా మరియు ఉక్రెయిన్

**81. 'వరల్డ్ సికిల్ సెల్ డే 2024' థీమ్ ఏమిటి?**
1. హోప్ త్రూ ప్రోగ్రెస్: ప్రపంచవ్యాప్తంగా సికిల్ సెల్ కేర్ అభివృద్ధి?
2. పురోగతిని జరుపుకుంటున్నారు
3. సికిల్ సెల్‌పై కాంతిని ప్రకాశింపజేయండి
4. సికిల్ సెల్ డిసీజ్ (SCD)పై ప్రజల్లో అవగాహన మరియు అవగాహన పెంచండి.

**82.ఇటీవల వార్తల్లో కనిపించే నలంద విశ్వవిద్యాలయం ఏ రాష్ట్రంలో ఉంది?**
1. జార్ఖండ్ 2. గుజరాత్
3. బీహార్ 4. రాజస్థాన్

**83.ఇటీవల, స్వలింగ వివాహాలను గుర్తించిన మొదటి ఆగ్నేయాసియా దేశం ఏది?**
1. థాయిలాండ్ 2. వియత్నాం
3. మలేషియా 4. సింగపూర్

**84.ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ట్రెంట్ బౌల్ట్ ఏ దేశానికి చెందినవాడు?**
1. ఆస్ట్రేలియా
2. దక్షిణాఫ్రికా 3. ఆఫ్ఘనిస్తాన్
4. న్యూజిలాండ్

**85.ఇటీవల వార్తల్లో చూసిన ఘోడ్‌బందర్ కోట ఏ రాష్ట్రంలో ఉంది?**
1. మహారాష్ట్ర 2. గుజరాత్
3. కేరళ 4. రాజస్థాన్

**90.ఇటీవల వార్తల్లో కనిపించిన కాసిమిర్ ఎఫెక్ట్ అంటే ఏమిటి?**
1. రెండు చార్జ్ ప్లేట్లు ఒకదానికొకటి తిప్పికొట్టే దృగ్విషయం
2. ఛార్జ్ చేయని రెండు కండక్టింగ్ ప్లేట్లు ఆకర్షణీయమైన శక్తిని అనుభవించే దృగ్విషయం
3. ఛార్జ్ చేయని రెండు కండక్టింగ్ ప్లేట్లు వికర్షక శక్తిని అనుభవించే దృగ్విషయం
4. రెండు చార్జ్ ప్లేట్లు అయస్కాంత శక్తిని అనుభవించే ఒక దృగ్విషయం

**91. ఇటీవల వార్తల్లో చూసిన "ఇండికోనెమా" అంటే ఏమిటి?**
1. గోమ్ఫోన్‌మోయిడ్ డయాటమ్ యొక్క కొత్త జాతి
2. కొత్తగా కనుగొనబడిన సాలీడు జాతులు
3. న్యూక్లియర్ బాలిస్టిక్ జలాంతర్గామి
4. పురాతన నీటిపారుదల సాంకేతికత

**92 .ఏఐ ద్వారా రోడ్డు భద్రతను పెంపొందించేందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI)తో ఇటీవల ఏ ఇన్‌స్టిట్యూట్ ఎంఓయూపై**



**సంతకం చేసింది?**
1. IIT, కాన్పూర్ 2. IIIT, ఢిల్లీ
3. IIM, అహ్మదాబాద్
4. IIT, బొంబాయి

**86. ఇటీవల, ఫిన్‌లాండ్‌లో జరిగిన పావో నుర్మి గేమ్స్‌లో బంగారు పతకాన్ని ఎవరు గెలుచుకున్నారు?**
1. నీరజ్ చోప్రా 2. టోని కెరానెన్
3. ఆలివర్ హెలాండర్
4. ఆండర్సన్ పీటర్స్

**87.ప్రతి సంవత్సరం ఏ రోజును 'ప్రపంచ శరణార్థుల దినోత్సవం'గా పాటిస్తారు?**
1. 19 జూన్ 2. 20 జూన్
3. 21 జూన్ 4. 22 జూన్

**88. సెల్ఫ్ సర్వీస్ బ్యాగేజ్ డ్రాప్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టిన దేశంలో ఇటీవల ఏ విమానాశ్రయం మొదటిగా నిలిచింది?**
1. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
2. సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం
3. ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
4.నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం

**89.భారత ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన నేషనల్ ఫోరెన్సిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎన్‌హాన్స్‌మెంట్ స్కీమ్ (NFIES) లక్ష్యం ఏమిటి?**
1. ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి
2. క్రిమినల్ ఫోరెన్సిక్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి
3. విద్యా సౌకర్యాలను మెరుగుపరచడం
4. రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి

**93.ఇటీవల, యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (AMR)కి సంబంధించి ట్రినిటీ ఛాలెంజ్ యొక్క రెండవ పోటీలో ఏ సంస్థ ఉమ్మడి రెండవ బహుమతిని గెలుచుకుంది?**
1. IIM, అహ్మదాబాద్ 2. IIT, కాన్పూర్
3. IIIT, ఢిల్లీ 4. IIT, రూర్కీ

**94.ఇటీవల, వన్యప్రాణుల నిపుణుల బృందం మొదటి సారిగా ఏ జాతీయ ఉద్యానవనంలో 'చారల సిసిలియన్ (ఇఛ్థియోఫిస్ ఎస్పీపీ)' ఉనికిని నమోదు చేసింది?**
1. కాజిరంగా నేషనల్ పార్క్
2. మనస్ నేషనల్ పార్క్
3. రైమోనా నేషనల్ పార్క్
4. ఒరాంగ్ నేషనల్ పార్క్

**95 .ఇటీవల వార్తల్లో కనిపిస్తున్న ముద్గల్ కోట ఏ రాష్ట్రంలో ఉంది?**
1. కేరళ 2. మహారాష్ట్ర
3. తమిళనాడు 4. కర్ణాటక

**96. ఏ మంత్రిత్వ శాఖ ఇటీవల మొదటి జాతీయ సంకలిత తయారీ సింపోజియం (NAMS) 2024ను ప్రారంభించింది?**
1. ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ
2. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ
3. రక్షణ మంత్రిత్వ శాఖ
4. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ

**97. ఏ రాష్ట్రం/UT ఇటీవల 'హెమిస్ ఫెస్టివల్ 2024'ని నిర్వహించింది?**
1. లడఖ్ 2. అస్సాం
3. మణిపూర్ 4. లక్షద్వీప్

**98.ఫైర్ డ్రాగన్ 480, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ దేశానికి చెందిన వ్యూహాత్మక బాలిస్టిక్ క్షిపణి?**
1. భారతదేశం 2. జపాన్
3. చైనా 4. UK

**99. "స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్ (SoGA) 2024"ను ఇటీవల ఏ సంస్థ విడుదల చేసింది?**
1. ప్రపంచ బ్యాంకు
2. హెల్త్ ఎఫెక్ట్స్ ఇన్‌స్టిట్యూట్ (HEI)
3. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO)
4. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (UNEP)

**100.ఇటీవల వార్తలలో ప్రస్తావించబడిన 'గార్నెట్' అంటే ఏమిటి?**
1. ఒక లోతైన ఎరుపు ఖనిజం
2. మోడల్
3. ఇన్వాసివ్ కలుపు
4. ఒక రకమైన విటమిన్

**101.ఇటీవల, భారతదేశం ఏ దేశ పౌరులకు మెడికల్ ఇ-వీసా సౌకర్యాన్ని ప్రకటించింది?**
1. బంగ్లాదేశ్ 2. నేపాల్
3. భూటాన్ 4. మయన్మార్

**102.ఇటీవల, '43వ ప్రపంచ వైద్య మరియు ఆరోగ్య క్రీడలు' ఎక్కడ నిర్వహించారు?**
1. చైనా 2. ఫ్రాన్స్
3. భారతదేశం 4. జర్మనీ

**103. ఆర్చరీ ప్రపంచ కప్ 2024లో భారతదేశానికి రెండు కాంస్య పతకాలను ఎవరు గెలుచుకున్నారు?**
1. ప్రవీణ్ జాదవ్
2. అభిషేక్ వర్మ
3. ధీరజ్ బొమ్మదేవర
4. లింబా రామ్

**104.'అంతర్జాతీయ ఒలింపిక్స్ డే 2024' థీమ్ ఏమిటి?**
1. కలిసి, శాంతియుత ప్రపంచం కోసం
2. లెట్స్ మూవ్ మరియు సెలబ్రేట్
3. మెరుగైన ప్రపంచం కోసం కలిసి
4. మూవింగ్ ఫార్వర్డ్: యునైటెడ్ బై ఎమోషన్

**105 .ఇటీవల, 16వ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా ఎవరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?**
1. అశోక్ బెందాళం
2. సి అయ్యన్నపాత్రుడు
3. కొయ్యె మోషేను రాజు
4. జగన్ మోహన్ రెడ్డి

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 71)2 | 72)4 | 73)2 | 74)1 | 75)3 |
| 76)1 | 77)3 | 78)1 | 79)3 | 80)4 |
| 81)1 | 82)3 | 83)1 | 84)4 | 85)1 |
| 86)1 | 87)2 | 88)3 | 89)2 | 90)2 |
| 91)1 | 92)2 | 93)3 | 94)1 | 95)4 |
| 96)1 | 97)1 | 98)3 | 99)2 | 100)1 |
| 101)1 | 102)2 | 103)3 | 104)2 | |
| 105)2 | | | | |


**Dr. P. Harish,**
Director
**Perfect Academy, Hyderabad.**



# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING Missing Number

1. Find out the missing number ?




Sol. : 6+9=15;
15+8=23
23+7=30;
30+6=36
36+5=41
41+4=45
45+3=48
48+2=50
Missing number = 50


2. Find out the missing Number :?




a. 5 b. 7
c. 9 d. 11

Sol. :
9-6=3; $3^3$-1=27-1=26
4-3=1; $1^3$-1=0
12-8=4; $4^3$-1=64-1=63
12-10=2; $2^3$-1=8-1=7
Missing Number = 7


3. Find the missing number ?




a. 25 b. 36
c. 43 d. 52

Sol. :
6-4=2; $2^2$=4
9-2=7; $7^2$=49
8-5=3; $3^2$=9
12-6=6; $6^2$=36

4. Finding the missing number ?




a. 56 b. 72
c. 83 d. 89

Sol. :
(3+4) x (3+6)=7x9=63
(1+5) x (1+7)=6x8=48
(4+2) x (4+8)=6x12=72
Missing Number = 72


5. Find the Mising Number ?




a. 896 b. 392
c. 197 d. 488

Sol.:
Based on alphabets number
D=4, J=10
D+J=14
14x14=196
in same manner,
R=18; W=23
R+W=18+23=41
41x14=574
like wise,
T=20; H=8
T+H=20+8=28
28x14=392
Missing Number = 392


6. Find the missing number ?




a. 3165 b. 3195
c. 3125 d. 3185


Sol. :
1st row : 2+2=$4^4$=4x4x4x4=256
2nd row :
3+2=$5^5$=5x5x5x5x5=3125
Third row :
4+2=$6^6$=6x6x6x6x6x6=46656
Missing number is 3125

7. Find the missing number ?





Sol. :
(7x3)+(2x1)=23
(4x2)+(3x6)=26
(2x4)+(5x2)=18
Missing number is 18.

8. Find the missing number ?




Sol. :
7+2+1+4=14 ... Column No.1
3+8+1+2=14....Column No.2
6+5+2+1=14....Column No.3
So, 2+4+4=10, to get 14, we need to add 4
Hence, Missing number is 4

9. Find the missing number (BrainTest)




Row (1) = 9+4+2=15
Row (2) =1+6+?=15, ?=8
Missing number is 8.
Row (3) = 5+3+7=15
Column(1) = 9+1+5=15
Column (2) = 4+3+?=15, ?=8
Missing number is 8
Column (3)=2+6=7=15
Now finally row and column missing number is 8.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College (Autonomous),
Madanapalli

# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



## తెలంగాణలో పచ్చదనం

**1. భారతజాతీయ అటవీ విధానం ఎప్పుడు ఏర్పాటు చేసారు?**
1. 1988 2. 1998
3. 2008 4. 2018

**2. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించుము.**
ఎ. తెలంగాణ $15^0 46'$ మరియు $19^0 47'$ ఉత్తర అక్షాంశాల మధ్య ఉన్నది.
బి. తెలంగాణ $77^0 16'$ మరియు $81^0 43'$ తూర్పు రేఖాంశాల మధ్య ఉన్నది.
సి. తెలంగాణ $15^0 46'$ మరియు $19^0 47'$ ఉత్తర రేఖాంశాల మధ్య ఉన్నది.
డి. తెలంగాణ $77^0 16'$ మరియు $81^0 43'$ తూర్పు అక్షాంశాల మధ్య ఉన్నది.
1. ఎ మరియు డి 2. ఎ మరియు బి
3. ఎ మరియు సి 4. సి మరియు డి

**3. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాటిన మొక్కలు అన్ని సంరక్షించబడుచున్నదీ, లేనిది తెలుసుకోవటానికి పరిశీలించబడుతున్న కార్యక్రమం ఏంటది?**
1. జియో-టెక్నాలజి
2. జియో-ఇంజనీరింగ్
3. జియో-ట్యాగింగ్ 4. జియో-బొటానికల్

**4. వనజీవి రామయ్య 'ఏ వాక్యంను సార్థకం చేసి చూపించాడు?**
1. పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు



2. చెట్లను నాటుదాం, ఆరోగ్యంగా ఉందాం.
3. చెట్లు నాటి కాలుష్యాన్ని నిర్మూలించాలి.
4. మొక్కలు నాటండి - ప్రాణాన్ని కాపాడండి.

**5. భారతదేశపు ఫారెస్ట్ మ్యాన్ అని ఎవరిని పిలుస్తారు?**
1. జాదవ్ మొలాయ్ ఏయేంగ్
2. అబ్దుల్ ఘనీ
3. అజయ్ దేశాయ్
4. కైలాష్ సంఖాల

**6. సామాజిక అటవీ కార్యక్రమం అనే ప్రాజెక్టు ఏ సంవత్సరంలో ఏర్పాటు అయింది?**
1. 1969 2. 1979
3. 1989 4. 1999

**7. మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో ఎంత అటవీ విస్తీర్ణం ఉండాలి?**
1. 23% 2. 30%
3. 33% 4. 44%

**8. తెలంగాణ రాష్ట్రం దక్కను పీఠభూమిలోని ఏ ప్రాంతంని అనుసరించి ఉన్నది?**
1. ఆర్ధశుష్క ప్రాంతం
2. ఉప ఆర్ధ ప్రాంతం
3. ఉష్ణశుష్క ప్రాంతం 4. శుష్క ప్రాంతం

**9. ప్రతి ఒకరు-ఒక మొక్క నాటాలనే నినాదం ఏ కార్యక్రమం ద్వారా చేస్తున్నారు?**
1. వనజీవి రామయ్య అటవీ కార్యక్రమం
2. జాదవ్ ఏయేంగ్ అటవీ కార్యక్రమం
3. హరితహర అటవీ కార్యక్రమం
4. 230 కోట్ల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమం

**10. జాదవ్ ఏయేంగ్ ఏ నది ఇసుక తిన్నెలపై చెట్లను నాటి సంరక్షించాడు?**
1. సట్లెజ్ నది 2. బ్రహ్మపుత్ర నది
3. గంగానది 4. మహానది

**11. తెలంగాణ రాష్ట్ర అటవీ విస్తీర్ణం ఎంత శాతంలో ఉన్నది?**
1. 21% 2. 2%
3. 24% 4. 26%

**12. దేశంలోనే నాల్గవ అత్యున్నత ఏ పౌర పురస్కారంతో భారతదేశపు ఫారెస్ట్ మ్యాన్‌ని గౌరవించింది?**
1. పద్మశ్రీ-జాదవ్ మొలాయ్ ఏయేంగ్
2. పద్మశ్రీ - అజయ్ దేశాయ్ ఏయేంగ్
3. పద్మభూషన్ - జాదవ్ మొలాయ్ ఏయేంగ్
4. పద్మభూషన్ - అజయ్ దేశాయ్ ఏయేంగ్

**13. పర్యావరణాన్ని కాపాడటానికి తాను చేసిన అవిశ్రాంతమైన కృషికి తెలంగాణ నుండి గౌరవప్రదమైన పద్మశ్రీ పురస్కారం పొందిన వ్యక్తి?**
1. సి.వి. నారాయణ గుప్త
2. బూరుగుపల్లి అనంత రామకృష్ణ
3. కంచర్ల రామయ్య
4. వనజీవి రామయ్య

**జవాబులు :**
1.1, 2.2, 3.3, 4.4, 5.1, 6.2, 7.3, 8.1, 9.4, 10.2, 11.3, 12.1, 13.4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**నవంబరు 25- డిసెంబరు 1**

- అమెరికా డాలర్ స్థానాన్ని భర్తీ చేయడం కోసం బ్రిక్స్ దేశాలు కొత్త కరెన్సీ సృష్టించేందుకు ప్రయత్నించినా లేదా ఇతర కరెన్సీకి మద్దతు తెలిపినా వంద శాతం సుంకాలు ఎదుర్కోవాల్సి వస్తుందని యూఎస్ తదుపరి అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు.
- ఇండియన్ - బ్రిటిష్ బాలుడు క్రిష్ అరోరా (10) మేధాశక్తిలో రికార్డు సృష్టించాడు. ఐక్యూ స్కోర్ 162 సాధించి, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లను అధిగమించాడు,
- అమెరికా దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్విస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) డైరెక్టర్‌గా భారత సంతతి వ్యక్తి కశ్యప్ పటేల్‌ను అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నామినేట్ చేశారు.
- 16 సంవత్సరాల లోపు పిల్లలు సోషల్ మీడియా వినియోగించకుండా నిషేధిస్తూ ఆస్ట్రేలియా నూతన చట్టం చేసింది.
- చైనా ప్రపంచంలోనే మొదటిసారిగా సివేయ్ జాయో జింగ్-2 03, జాయోజింగ్-2 04 అనే రెండు సెల్ఫ్ డ్రైవ్ ఉపగ్రహాలను రోదసిలోకి పంపించింది.
- ఇజ్రాయెల్ - హెజ్బొల్లా మధ్య కుదిరిన ఒప్పందంతో యుద్ధం ముగిసింది.
- అమెరికాలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్‌కు డైరెక్టర్‌గా ఇండియన్-అమెరికన్ డాక్టర్ జై భట్టాచార్యను కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంపిక చేశారు.
- రష్యా 2025 బడ్జెట్‌లో రక్షణ రంగానికి 13.5 ట్రిలియన్ రుబెల్స్ కేటాయించింది. ఇది భారత కరెన్సీలో రూ.10.66 లక్షల కోట్లకు సమానం.
- సిరియాలో తిరుగుబాటుదారులపై రష్యా వైమానిక దాడులలో హయాత్ తహ్‌రీర్ అల్- షమ్ సంస్థ ముఖ్య నాయకులు అహ్మద్ హుస్సేన్ అల్ షరా సహా 300 మంది తిరుగుబాటుదారులు మృతి చెందారు.
- గాజాలో యుద్ధ నేరాలకు సంబంధించి అంతర్జాతీయ నేర న్యాయస్థానం(ఐసీసీ) తనకు అరెస్టు వారెంట్ జారీ చేయడాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తీవ్రంగా ఖండించారు
- ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో మూడో ప్రపంచ యుద్ధం మొదలైందని ఉక్రెయిన్ మాజీ సైన్యాధిపతి వాలెరీ జలుఝ్నీ పేర్కొన్నారు.

## రాష్ట్రీయం

**నవంబరు 25- డిసెంబరు 1**

- అణ్వాయుధ సామర్థ్యం గల జలాంతర్గామి ఐఎన్‌ఎస్ అరిఘాత్ నుంచి జలాంతర్గామి నుంచి ప్రయోగించే అణ్వాయుధ సామర్థ్యం గల ఖండాంతర క్షిపణిని భారత్ విశాఖపట్నం నుంచి పరీక్షించింది. ఇది 3,500 కి.మీ. పరిధిలోని లక్ష్యాన్ని ఛేదించగలదు.
- తిరుమల క్షేత్ర తరహాలోనే శ్రీశైల మహా క్షేత్రం అభివృద్ధికి సమగ్ర వివరాలతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తు ప్రణాళిక రూపొందిస్తున్నారు.
- ఏపీలో మూడు రాజ్యసభ్య సీట్లకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది.
- తెలంగాణలో ఇప్పటివరకు నాలుగు విడతల్లో 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్లు రుణమాఫీ చేసినట్టు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.
- దేశంలో ఎయిడ్స్ రోగులు అత్యధికంగా ఉన్న రాష్ట్రాల జాబితాలో ఆంధ్ర ప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. ఏపీలో 2023-24 నాటికి 2,22,338 మంది, తెలంగాణలో 1,03,933 మంది, హెచ్‌ఐవీ రోగులు 'నేషనల్ ఎయిడ్స్ అండ్ ఎస్‌టీడీ కంట్రోల్ ప్రోగ్రాం' కింద చికిత్స పొందుతున్నారు.



## జాతీయం

**నవంబరు 25- డిసెంబరు 1**

- ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ జైతీర్థ ఆర్ జోషి బ్రహ్మోస్ డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు.
- ఉత్తరప్రదేశ్ సంభల్‌లోని మొఘల్ కాలం నాటి షాహీ జామా మసీదు రక్షిత వారసత్వ కట్టడమని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) తెలిపింది.
- 'ఫెంగల్' తుఫాను ప్రభావంతో తమిళనాడు, పుదుచ్చేరిలో భారీ వర్షాలు కురిశాయి. చెన్నై నగరంలో కుండపోత వర్షం పడింది.
- గగనయాత్రికులు శుభాన్షు శుక్లా, బాలకృష్ణ నాయర్‌ల. నాసాలో ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్నట్లు ఇస్రో తెలిపింది.
- తమిళనాడులోని రామేశ్వరంలో నిర్మించిన కొత్త పంబన్ వంతెనను భారత్‌లో తొలి వెర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన అని, ఇది ఆధునిక ఇంజినీరింగ్ అద్భుతమని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అభివర్ణించారు.
- ఆస్తిపై హక్కు ఇప్పుడు మానవ హక్కుల పరిధిలోకి వస్తుందని జమ్ము కశ్మీర్, లధక్ హైకోర్టు స్పష్టం చేసింది.






- భారత రాజ్యాంగం 75వ వార్షికోత్స వాన్ని నిర్వహిస్తు న్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భం నేపథ్యంలో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు.
- జార్కండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత హేమంత్ సొరేన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు.
- నిజమైన విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ల ప్రయోజనాలు పొందేందుకు మతం మారడం రాజ్యాంగాన్ని మోసగించడమేనని సుప్రీంకోర్టు పేర్కొన్నది.
- రాజస్థాన్‌లోని అజ్మీరులో ఉన్న సూఫీ సెయింట్ మొయినుద్దీన్ ఛిస్తీ దర్గా కింద శివాలయం ఉందని అజ్మీరు కోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది.
- విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు 'హ్యాపీ క్యాంపస్' పేరుతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ కొత్త కార్యక్రమాన్ని చేపట్టనుంది.
- అంతరిక్షంలో కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత ల్యాబ్‌ను ఏర్పాటు చేయబోతున్నట్టు హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ కంపెనీ ప్రకటించింది.
- బ్రహ్మోస్ ఏరోస్పేస్ కొత్త సీఈఓగా ప్రముఖ క్షిపణి రంగ శాస్త్రవేత్త డాక్టర్ జైతీర్థ రాఘవేంద్ర జోషి నియమితులయ్యారు
- హిందువులపై జరిగిన అకృత్యాలను నిరసించిన ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభును బంగ్లాదేశ్ ప్రభుత్వం అరెస్ట్ చేయటం పై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.
- దేశంలో అత్యధిక హెచ్‌ఐవీ రోగుల జాబితాలో మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలుస్తోంది. మహారాష్ట్రంలో మొత్తం 2,39,797 మంది హెచ్‌ఐవీ రోగులున్నారు.
- కర్ణాటకలోని విజయపురకు చెందిన సమైరా హుల్లూరు అనే యువతి 18 ఏళ్ల వయసుకే పైలట్ అయ్యారు.
- ప్రయాగరాజ్‌లోని గంగానది ఒడ్డున ఉన్న రసూలాబాద్ ఘాట్ పేరును చంద్రశేఖర్ ఆజాద్ ఘాట్‌గా మారుస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

# విద్య, ఉద్యోగ సమాచారం

**ఈనెల 9 నుంచి టీజీపీఎస్సీ గ్రూప్ 2 హాల్‌టికెట్లు!**

తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షలు డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లు డిసెంబర్ 9వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి. టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ https://www.tspsc.gov.in నుంచి వీటిని డౌన్లోడ్ చేసుకోవాలని, హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే 040-23542185 లేదా 040-23542187 నంబర్లు సంప్రదించాలి. లేదా Helpdesk@tspsc.gov.in ఈ-మెయిల్ ద్వారా సందేశాలు పంపవచ్చు.

గ్రూప్-2లో మొత్తం నాలుగు పేపర్లు ఉంటాయి. పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది. డిసెంబర్ 16వ తేదీన పేపర్ 3, 4 పరీక్షలు నిర్వహిస్తారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహిస్తారు.

**తెలంగాణ గ్రూప్ 2 వాయిదాకు నిరుద్యోగులు డిమాండ్**

డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఈ తేదీలో ఉంది. మొత్తం 7,951 జూనియర్ ఇంజినీరింగ్(జేఈ) పోస్టుల భర్తీ కోసం రైల్వేశాఖ ఈ పరీక్ష నిర్వహిస్తుంది. బీటెక్, డిగ్రీ అర్హతలున్న వారు ఈ పోస్టులకు పోటీ పడుతున్నారు. గ్రూప్-2, ఆర్ఆర్‌బీ రెండు పరీక్షలు రాసే వారు రాష్ట్రంలో 20 వేల మందికిపైగా ఉన్నట్టు అంచనా. ఒకే రోజు రెండు పరీక్షలు ఉన్నందున ఏ పరీక్ష రాయాలో తెలియక అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. దాంతో గ్రూప్ 2 వాయిదా వేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై టిజీపీఎస్సీ



గానీ ప్రభుత్వంగానీ స్పందించక పోవటంతో నిరుద్యోగులు హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారు.

**ఎస్ఎస్‌సీ స్టెనోగ్రాఫర్ ఎగ్జామ్ డిసెంబర్ 10, 11 తేదీల్లో**

దేశవ్యాప్తంగా వివిధ మంత్రిత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సి (గ్రూప్ బి, నాన్ గెజిటెడ్), స్టెనోగ్రాఫర్ గ్రేడ్ డి (గ్రూప్ సి) పోస్టుల భర్తీకి సంబంధించి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ గత జులై నెలలో ప్రకటన జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ కింద కేంద్ర ప్రభుత్వ శాఖల్లో మొత్తం 2,006 కొలువులను భర్తీ చేయనున్నారు. తాజాగా నియామక రాత పరీక్షకు సంబంధించిన సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను కమిషన్ విడుదల చేసింది. ఇందులో పరీక్ష కేంద్రం, పరీక్ష తేదీ వివరాలు ఉంటాయి.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎస్-ఎస్‌సీ అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నంబర్, పాస్‌వర్డ్ వివరాలు నమోదు చేసి సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిసెంబర్ 5న పరీక్షకు సంబంధించిన అడ్మిట్‌కార్డులు విడుదల కానున్నాయి. డిసెంబర్ 10, 11 తేదీల్లో దేశ వ్యాప్తంగా పరీక్షలు నిర్వహిస్తారు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, స్టెనోగ్రఫీలో స్కిల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది.

**పీజీ మెడికల్ తరగతులు డిసెంబరు 20 నుంచి....**

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లోఎండీ, ఎంఎస్ పీజీ మెడికల్ నాన్ సర్వీస్ కేటగిరీ సీట్లకు నిర్వహించిన మొదటి విడత కౌన్సెలింగ్ పూర్తైంది. మొత్తం 1722 సీట్లు తొలి విడత కౌన్సెలింగ్‌లో భర్తీ అయ్యాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా మెడికల్ కాలేజీల్లో డిసెంబరు 4వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా చేరాల్సి ఉంటుంది. ఫస్ట్ ఇయర్ పీజీ మెడికల్ తరగతులు డిసెంబరు 20వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. సర్వీస్, యాజమాన్య సీట్ల ప్రవేశాల వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

**ఏఈ పోస్టుల ధ్రువ పత్రాల పరిశీలన...**

తెలంగాణ ప్రభుత్వ ఇంజినీరింగ్ విభాగాల్లో అసిస్టెంట్ ఇంజినీరు, టెక్నికల్ అధికారుల పోస్టుల భర్తీకి సంబంధించిన రెండో విడత మెరిట్ జాబితాలో ఎంపికైన అభ్యర్థులకు నవంబర్ 28న ధ్రువీకరణ పత్రాల పరిశీలన నిర్వహించారు. త్వరలో తుది ఫలితాలు ప్రకటిస్తారు. మరిన్ని వివరాల కోసం టీజీపీఎస్సీ వెబ్‌సైట్ సందర్శించవచ్చు.

**దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ పరీక్ష ఫలితాలు ...**

ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఉద్యోగ నియామక పరీక్ష ఫలితాలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**జేఈఈ అడ్వాన్స్‌ పరీక్షల షెడ్యూల్ ...**

దేశవ్యాప్తంగా ఐఐటీలు, నిట్‌లు, ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక ఇంజినీరింగ్ కాలేజీల్లో బీఈ/ బీటెక్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌ పరీక్ష 2025 మే 18వ తేదీన రెండు సెషన్లలో నిర్వహిస్తారు. మే 18వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు రెండో పేపర్ పరీక్ష నిర్వహిస్తారు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) మోడ్‌లో పరీక్ష జరుగుతుంది. టైమ్ టేబుల్ ఇతర వివరాలకు https://jeeadv.ac.in వెబ్‌సైట్ చూడండి.